తా॥ వైద్యుఁడు ప్రాతఃకాలమునందు స్నానసంధ్యావందనాది కృత్యములు నొనర్చుకొని పరిశుద్ధుఁడై సుఖాసీనుఁడగు రోగికడకేఁగి తానును సుఖముగఁ గూర్చుచున్నవాఁడై రోగనిదానంబు నెఱుంగవలయును.

నాడీపరీక్షా కాలము

శ్లో॥ ఈషద్వినమ్రకృతకూర్పరవామభాగహస్తే ప్రసారితపదం
గులిసంధికే చ । అంగుష్ఠమూలపరిపశ్చిమభాగమధ్యే నాడీం
ప్రభాతసమయే ప్రథమం పరీక్షేత్ ॥

తా॥ వైద్యుండుదయకాలమునందు రోగియొక్క చాచినట్టి హస్తమందుండు మణికట్టునకు వెనుకవట్టున నుండినట్టి నాడినిపరీక్షించవలయును.

స్త్రీపురుషనాడీలక్షణము

శ్లో॥ స్త్రీణాం నాభ్యూర్ధ్వముఖః కూర్మః పుంసాం పునరధోముఖః ।
అతః కూర్మస్యతిక్రాంతాత్సర్వత్రైవ వ్యతిక్రమః ।
లక్ష్యతే దక్షిణే పుంసాం యాచ నాడీవిచక్షణైః ।
కూర్మభేదేన వామానాం వామే చైవావలోక్యతే ॥

తా॥ స్త్రీలకు నాభికూర్మము ఊర్ధ్వముఖంబుగను పురుషులకు అధోముఖంబుగ నుండుటచే స్త్రీపురుషులకు నాడులు వ్యత్యాసముగ నుండునుగాన స్త్రీలకు ఎడమహస్తమునందును పురుషులకు కుడిహస్తమునందును నాడి పరీక్షింపవలయును.

మతాంతరే

శ్లో॥ కరమూలే పాదమూలే నాడీ వహతి దృశ్యతామ్ ।
నారీణాం వామభాగే చ పుంసాం దక్షే తు శోధయేత్ ॥

తా॥ హస్తమూలమునందును పాదమూలమునందును నాడి సంచరించుచుండును గాన స్త్రీలకు వామహస్తమునందును పురుషులకు దక్షిణహస్తమునందును పరీక్షింపవలయును.

గ్రంథాంతరే

శ్లో॥ ప్రాయస్స్ఫుటా భవతి వామకరే వధూనాం పుంసాం చ
దక్షిణకరే తదియం పరీక్షా ॥

తా॥ స్త్రీలకు వామహస్తమునందును, పురుషులకు దక్షిణ హస్తమునందును నాడి స్పష్టముగ నుండును.

మతాన్తరే

శ్లో॥ వామభాగే స్త్రియా ద్యోజ్యా నాడీ పుంసస్తు దక్షిణే ।
ఇతి ప్రోక్తం మయా దేవి సర్వదేహేషు దేహినామ్॥

తా॥ స్త్రీలకు ఎడమహస్తమునందును పురుషులకు కుడి హస్తమునందును నాడిని పరీక్షింపవలయు నని పార్వతితో పరమేశ్వరుండు వచించెను.

కేవల స్త్రీనాడీ లక్షణము

శ్లో॥ స్త్రీణాం భిషగ్వామహస్తే వామపాదే చ యత్నతః।
శాస్త్రేణ సంప్రదాయేన తథా స్వానుభవేన వై ।
పరీక్షే ద్రత్నవచ్చాసా వభ్యాసాదేవ జాయతే॥

తా॥ వైద్యుఁడు స్త్రీలయొక్క యెడమహస్తము నందును, ఎడమ పాదమునందును శాస్త్ర సంప్రదాయ స్వానుభవములచే పరీక్షింపవలయును, రత్నపరీక్షాజ్ఞానము అభ్యాసమువలనఁ గలిగినట్లు నాడీపరిజ్ఞానముకూడ అభ్యాసమువలననే కలుగును.

నాడీపరీక్షా క్రమము

శ్లో॥ వారత్రయం పరీక్షేత ధృత్వా ధృత్వా విముంచయేత్ ।
విమృశ్య బహుధా బుద్ధ్యా రోగవ్యక్తిం వినిర్దిశేత్ ॥

తా॥ రోగియొక్క నాడిని పలుమారులు పట్టి విడుచుచు బుద్ధిచే బాగుగ మూఁడుమార్లు పరీక్షించి రోగ మిట్టిదని నిర్దేశింపవలయును.

గ్రంథాన్తరే

శ్లో॥ అంగుళిత్రితయైః స్పష్టాః క్రమాద్దోషత్రయోద్భవాః ।
మందాం మధ్యగతాం తీక్ష్ణాం త్రిభిర్దోషైస్తు లక్షయేత్ ॥

తా॥ రోగియొక్క నాడిని వైద్యుడు తనయొక్క మూడుంవ్రేళ్ళచే స్పృశించి వాతము పిత్తము కఫము వీటియొక్క గతులను క్రమముగ మంద మధ్యమధ్యమతీక్ష్ణములుగ తెలిసికొనవలయును వాతపిత్త కఫములే త్రిదోషములు వీటిని వైద్యుడు సూక్ష్మదృష్టిచే నెఱుంగవలయును.

పాదగతనాడీ లక్షణము

శ్లో॥ జీవితం లాఘువం స్వాస్థ్యం జ్వరస్య చ విమోచనమ్ ।
యస్తు స్థానాన్న ముచ్యేత పాదనాడీ నిదర్శయేత్ ॥

తా॥ ఆయువు శరీరలఘుత్వము శరీరస్వస్థత జ్వరవిమోచనము వీటి నెఱుంగుటకై పాదమునం దుండునాడిని పరీక్షింపవలయును.

హస్తగత నాడీలక్షణము

శ్లో॥ తిర్యగ్గ్వప్రమాణేన జహాతిచ నిజం పదమ్ ।
ఘాటికేం జీవనిర్యాణం హస్తనాడీ గతేచ యా ॥

తా॥ ఏమనుజునినాడి హస్తమందుఁగాని లేక కంఠమందుగాని తిర్యగ్గ్వప్రమాణమయినను స్వస్థానమును నదలెనేని ఆమనుజుఁడు శరీరమును త్యజించునని యెఱుంగవలయును.

హస్తనాడీ పరీక్ష

శ్లో॥ అజీర్ణం చామదోషం చ జ్వరస్యాగమనం క్షుధామ్ ।
వాతపిత్తకఫాన్ దుష్టాన్ హస్తనాడీ నిదర్శయేత్ ॥

తా॥ అజీర్ణము ఆమదోషము జ్వరాగమనము ఆఁకలి దుష్టవాతము పిత్తము శ్లేష్మము అను వీనిని హస్తనాడివలన తెలిసికొనవలయును.

కంఠనాడీ పరీక్ష

శ్లో॥ ఆగంతుకజ్వరం తృష్ణా మాయాసం మైథునం క్లమమ్ ।
భయం శోకంచ కోపంచ కంఠనాడీ నిదర్శయేత్ ॥

తా॥ ఆగంతుకజ్వరము దప్పి ఆయాసము మైథునము బడ భయము శోకము కోపము అనునివి కంఠమునందుండు నాడి చే తెలియంగవలయును.

నా సా నా డీ ప రీ క్ష

॥ మరణం జీవితం కామం నేత్రరోగం శిరోవ్యథామ్ ।
శ్రావణాన్ ముఖజాన్ రోగాన్ నాసానాడీ నిదర్శయేత్ ॥

తా॥ నాసికయందలి నాడివలన మరణము జీవితము కామము రోగము శ్రవణరోగము తలనొప్పి ముఖరోగము వీటిని తెలియంగ యును.

కాలభేదముచే నాడీసంచార క్రమము

॥ ప్రాతః శ్లేష్మయుతా నాడీ మధ్యాహ్నే చాపి పిత్తకీ ।
అపరాహ్ణే వాతకీవ పునః పిత్త నిశార్ధకే ॥

తా॥ ప్రాతఃకాలమునందు నాడి శ్లేష్మయుక్తముగను మధ్యాహ్న కాలమునందు పిత్తయుక్తంబుగను అపరాహ్ణంబున వాతయుక్త ను అర్ధరాత్రమందు మరల పిత్తయుక్తంబుగను నడుచుచుండును

అజ్ఞాత్య నాడీలక్షణము

॥ సద్యస్స్నాతస్య భుక్తస్య తథా స్నేహావగాహినః ।
క్షుత్తృడార్తస్య సుప్తస్య నాడీ సమ్యఙ్న బుధ్యతే ॥

తా॥ స్నానము చేసినవానికి భోజనము చేసినవానికి చమురు కొని వానికి ఆకలి దప్పి ఇవి గలవానికి నిదురబోవువానికి నాడి ముగ గనుపడదు.

గ్రంథాన్తరే

॥ తైలాభ్యంగే చ సుప్తే చ తథా చ భోజనాన్తరే ।
తథా న జ్ఞాయతే నాడీ యథా దుర్గతరా నదీ ॥

తా॥ త్రైలోక్యంగ మొనర్చుకొనినవానికిని నిద్రించి మేలు కొనిన వానికిని భోజనము చేసినవానికిని నాడి అతిగంభీరముగు నది చందంబున దెలియంబడదు.

ధమనీనాడీలక్షణము

శ్లో॥ అంగుష్ఠమూలభాగే యా ధమనీ జీవసాక్షిణీ ।
తచ్చేష్టయా సుఖం దుఃఖం జ్ఞేయం కాయస్య పణ్డితైః ॥

తా॥ మనుష్యులయొక్క అంగుష్ఠమూలమునందు, అనగా మణికట్టునకు దిగువ మూడంగుళముల ప్రదేశమునందు జీవసాక్షి యని పేర్కొనంబడు ధమని యను నాడి గలదు. దానియొక్క నడకచే శరీరమునందుంగల సుఖదుఃఖములను నాడీజ్ఞానులు దెలిసికొనియెదరు.

జీవసాక్షి నాడీలక్షణము

శ్లో॥ అంగుష్ఠస్య తు మూలే యా సా నాడీ జీవసాక్షిణీ ।
తస్యా గతివశాద్విద్యాత్సుఖం దుఃఖఞ్చ రోగిణామ్ ॥

తా॥ అంగుష్ఠమూలమునం దుండునట్టి నాడి జీవసాక్షిణియని పేర్కొనంబడును. దాని గమనాతిశయముచే రోగియొక్క సుఖదుఃఖంబులం దెలిసికొనవలయును.

నాడీపర్యాయశబ్దములు

శ్లో॥ స్నాయుర్నాడీ వసా హింస్రా ధమనీ ధామనీ ధరా ।
తంతుకీ జీవితజ్ఞా చ సిరా పర్యాయవాచకాః ॥

తా॥ స్నాయువు వస హింస్ర ధమని ధామని ధర తంతుకి జీవితజ్ఞ సిర ఇట్లు నాడులు తొమ్మిదివిధంబులుగ విలసిల్లును.

నాడీదేవతలు

శ్లో॥ వాతనాడీ భవేద్బ్రహ్మా పిత్తనాడీచ శంకరః ॥
శ్లేష్మనాడీ భవేద్విష్ణు స్త్రీదేవా నాడిదేవతాః ।

తా॥ వాతపిత్తకఫనాడులకు క్రమముగ బ్రహ్మ శివ విష్ణువులు దేవతలుగా నుందురు.

వాతాదినాడీస్థానములు వాటిగుణములు

శ్లో॥ అగ్రే వాతవహా నాడీ మధ్యే వహతి పిత్తలా ।
అంతే శ్లేష్మవికారేణ నాడీ జ్ఞేయా బుధైస్సదా ।
వాతాద్వక్రగతిర్నాడీ పిత్తాదుత్ప్లుత్యగామినీ ।
కఫాన్మందగతిర్జ్ఞేయా సన్నిపాతాదతిద్రుతమ్ ॥

తా॥ అగ్రమునందు వాతనాడి వాతము ప్రకోపముగ నుండు నపుడు వంకరగా నడుచును పిత్తనాడి మధ్యమమందుండి పిత్తప్రకోపమునందు కప్పవలె యెగిరెగిరి నడుచును కఫనాడి కడపటనుండి కఫ ప్రకోప మగునపుడు మందముగ నడుచును. సన్నిపాతమునందు పైని జెప్పిన మూడునాడులును అతిత్వరముగా నడుచును.

గ్రంథాన్తరే

శ్లో॥ ఆదౌ చ వహతే వాతో మధ్యే పిత్తం తథైవ చ ।
అన్తే చ వహతే శ్లేష్మ నాడీత్రయలక్షణమ్ ॥

తా॥ రోగి మణికట్టునందు తన తర్జనికి స్పృశించెడి నాడి వాతమనియు మధ్యమాంగుళికి స్పృశించెడి నాడి పిత్తమనియు అనామికాంగుళమునకు స్పృశించెడి నాడి శ్లేష్మమనియును నాడీజ్ఞానులు వచింతురు.

వాతాదినాడీగమనక్రమము

శ్లో॥ వాతే వక్రా భవతి చపలా శ్లేష్మరోగే స్థిరా స్యాత్ ।
త్వరాకారా ప్రభవతి తదా వాతపిత్తప్రభావే ।
నాడీ మందా కఫపవన యోర్దుర్ధరా శ్లేష్మపిత్తే ।
ఛిన్నా నానాస్థితిచ విషమగా దే సన్నిపాతే త్వసాధ్యా ॥

తా॥ వాతరోగమునందు నాడి వక్రముగను పిత్తరోగంబునందు చపలముగను కఫరోగంబునందు స్థిరముగను నుండును. మరియు నాడి వాతపిత్త రోగంబున సర్పము తెలుంగునను శ్లేష్మవాతరోగంబున రాజహంసవలెను శ్లేష్మపిత్తరోగమునందు మండూకమువలెను విషమజ్వరమునందు తునుకలుగను సూక్ష్మముగను సన్నిపాతమునందు అదృశ్యమై యనేక రీతులుగను నడుచును.

మతాన్తరే

శ్లో॥ తృణం పురస్సరం కృత్వా యథా వాతో వహేద్బలీ।
శేషస్థం తృణమాదాయ పృథివ్యాం వక్రగా యథా।
తథా మధ్యగతో వాయుః కృత్వా పిత్తం పురస్సరమ్।
శ్లేష్మస్థం కఫమాదాయ స నాడ్యాం వహతి సర్వదా॥

వాక్యం॥ అ ఏవ పిత్తస్య చంచలా గతిర్వాయోరగ్రత్వాత్।
కఫస్య మంథా గతిర్వాయుపృష్ఠత్వాత్॥

తా॥ గాలి వీచునపుడు దాని కెదురుగ నుండు తృణము త్వరితంబుగను వెనుకనుండు తృణము హీనంబుగను నడుచు కైవడి మధ్యమాంగుళియందు స్పృశించు వాతము తర్జనియందు స్పృశించు పిత్తమును విశేషముగ చలింపఁజేయుటయే గాక అనామికయందుండెడి శ్లేష్మమును సయితము మందముగ చలింపఁజేయును.

గ్రంథాన్తరే

శ్లో॥ పిత్తశ్లేష్మగతిర్నాస్తి వాతస్య గమనే గతిః।
తస్మాత్త్వగ్రే వహేద్వాయుర్జలౌకా వక్రగా యథా॥

తా॥ పిత్తశ్లేష్మనాడులు స్వాతంత్ర్యరాహిత్యంబులుగ నుండుటచే వాతనాడి గతి ననుసరించే పిత్తశ్లేష్మములకు గతి గలిగియుండుఁగాన, వక్రముగ నడుచు జలగచందంబుగ నాడుకు అగ్రమున నుండెడి వాతనాడి చలించినని పిత్తశ్లేష్మముకూడ చలించును.

ఆరోగ్యనాడీ లక్షణము

శ్లో॥ హంసగా చైవ యా నాడీ తథైవ గజగామినీ ।
ముఖం ప్రసన్నంచ భవేత్తస్యారోగ్యం భవేత్సదా ॥

తా॥ నాడి హంసయొక్కయు, ఏనుగయొక్కయు నడకగలిగి ముఖము ప్రసన్నముగ నుండిన అట్టిరోగికి ఆరోగ్యము గలుగును.

గ్రంథాన్తరే

శ్లో॥ భూలతా భుజగప్రాయా స్వచ్ఛా స్వాస్థ్యమయా సిరా ।
సుఖితస్య స్థిరా జ్ఞేయా తథా బలవతీ మతా ॥

తా॥ నిరోగియొక్క నాడి భూతలమునంబడునది సర్పమువలె రంబుగను బలిష్ఠముగను నడుచును.

మతాన్తరే

శ్లో॥ యో రోగిణః కరం స్పృష్ట్వా స్వకరం తాళయేద్యది ।
రోగాస్తస్య వినశ్యన్తి పంకః ప్రక్షాళనాద్యథా ॥

తా॥ రోగియొక్క నాడిని వైద్యుడు చూచి తన హస్తమును కుగుకొన్నయెడల, ఆరోగియొక్క వ్యాధులు నశించును.

వాతనాడీలక్షణము

శ్లో॥ సర్పజలూకాదిగతిం వదన్తి విబుధాః ప్రభంజనే నాడీమ్ ॥

తా॥ వాతరోగమునందు నాడి సర్పము జెలగ వీటిగతిచందంన నడుచును.

పిత్తనాడీ లక్షణము

శ్లో॥ పిత్తేచ కాకలావుకమండూకాదేస్తథా చపలామ్ ॥

తా॥ పిత్తరోగమునందు నాడి కాకి లావుకము కప్ప పిట్లయొక్క వంటి గతిగలదిగ నుండును.

కఫరోగనాడీలక్షణము

శ్లో॥ రాజహంసమయూరాణాం పారావతకపోతయోః ॥
కుక్కుటస్య గతిం ధత్తే ధమనీ కఫసంగినీ ।
పిత్తేవ్యక్తా మధ్యమాయాం తృతీయాంగుళికా కఫే ।
వాతేఽధికే భవేన్నాడీ ప్రవ్యక్తా తర్జనీతలే ॥

తా॥ శ్లేష్మరోగమునందు నాడి రాజహంసము నెమలి పావురము గువ్వ కోడి వీటియొక్క గమనము కలిగియుండును. మరియు పిత్తనాడి నడిమివ్రేలి క్రిందను శ్లేష్మనాడి అనామిక క్రిందను వాతనాడి తర్జనివ్రేలిక్రిందను నడుచును.

వాతపిత్తనాడీ లక్షణము

శ్లో॥ ముహుస్సర్పగతిం నాడీ ముహుర్భేకగతిం తథా ।
తర్జనీమధ్యమామధ్యే వాతపిత్తేఽధికే స్ఫుటా ।
వక్రముత్ప్లుత్య చలతి ధమనీ వాతపిత్తతః ॥

తా॥ వాతపిత్తప్రకోపమునందు నాడి తర్జనీమధ్యమాంగుళముల మధ్యమునందు మాటిమాటికి సర్పము కప్పవీటియొక్క నడకతో తుల్యమై వక్రముగ ఎగిరెగిరి నడుచుచుండును.

వాతశ్లేష్మనాడీలక్షణము

శ్లో॥ సర్పహంసగతిం తద్వద్వాతశ్లేష్మవతీం వదేత్ ।
అనామికాయాం తర్జన్యాం వ్యక్తా వాతకఫే భవేత్ ।
వహేద్వక్రంచ మందంచ వాతశ్లేష్మాధికత్వతః ॥

తా॥ అనామికయందును తర్జనియందును స్ఫుటముగా కనబడుచు సర్పహంసగతులుగలిగి మందముగను వక్రముగను నడుచునట్టి నాడి వాతశ్లేష్మ నాడియని చెప్పవలయును.

గ్రంథాన్తరే

శ్లో॥ భుజగాదిగతి స్తస్యా రాజహంసగతి స్తథా।
వాతశ్లేష్మద్వయోద్భూతాం భాషన్తే తద్విదో జనాః।

తా॥ వాతశ్లేష్మనాడి సర్పము హంస వీటిగతితో తుల్యగతి గలదిగ నుండును.

పిత్తశ్లేష్మనాడీ లక్షణము

శ్లో॥ హారీతహంసగతిం ధత్తే పిత్తశ్లేష్మాన్వితా ధరా।
మధ్యమానామికామధ్యే స్ఫుటా పిత్తకఫేఽధికే।
ఉత్ప్లుత్య మందం చలతి నాడీ పిత్తకఫేఽధికే॥

తా॥ నాడి కప్ప హంస వీటిగతితో తుల్యగతిగలిగి మధ్యమానామికలయొక్క మధ్యమందు సంచరించుచు ఎగిరెగిరి మందముగా నడిచిన పిత్తశ్లేష్మనాడిగాని తెలియవలయును.

గ్రంథాన్తరే

శ్లో॥ మండూకాదిగతిం నాడీం మయూరాదిగతిం ధరామ్।
పిత్తశ్లేష్మసముద్భూతాం ప్రవదన్తి మనీషిణః।
సూక్ష్మా శీతా స్థిరా నాడీ పిత్తశ్లేష్మసముద్భవా॥

తా॥ నాడి మండూకము నెమలి యుని మొదలగువాటిగతి తెఱంగున సంచరించుటయే కాక సూక్ష్మంబుగను శీతలంబుగను నుండు నది పిత్తశ్లేష్మనాడి యని యెఱుంగవలయును

సన్నిపాత నాడీలక్షణము

శ్లో॥ కాష్ఠకుట్టో యథా కాష్ఠం కుట్టతే చాతివేగతః।
స్థిత్వాస్థిత్వా తథా నాడీ సన్నిపాతే భవేద్ధ్రువమ్।
అంగుళిత్రితయేఽపి స్యాత్ప్రవ్యక్తా సన్నిపాతతః॥

తా॥ వృక్షమును తొలుచునట్టి పిట్ట అనఁగా లకుముకిపిట్ట వృక్షమును అతివేగముగా నిలిచి నిలిచి యెట్లు కొట్టునో అదేరీతిగ నిలిచి నిలిచి మూఁడువేళ్ల క్రింద నడుచుచు స్ఫుటముగ నుండునది సన్నిపాతనాడి యని యెఱుంగవలయును.

గ్రంథాంతరే

శ్లో॥ లావతిత్తిరి వర్తీనాం గమనం సన్నిపాతతః ।
కదాచిన్మందగా నాడీ కదాచిచ్ఛీఘ్రగా భవేత్ ।
త్రిదోషప్రభవే రోగే విజ్ఞేయాచ భిషగ్వరైః ॥

తా॥ త్రిదోషమిళితంబగు నాడి లావుకపిట్ట తిత్తిరిపక్షి మీనవల్లంకిపిట్ట వీటివలె నడుచుటయే కాక ఒకసమయంబున మందగతిగను మఱియొక సమయంబున శీఘ్రగతిగను నడుచునది సన్నిపాతమని యెఱుంగవలయును.

అసాధ్య నాడీలక్షణము

శ్లో॥ మందంమందం శిథిలశిథిలం వ్యాకులం వ్యాకులం వా ।
స్థిత్వా స్థిత్వా వహతి ధమనీ యాతి సూక్ష్మాచ సూక్ష్మా ।
నిత్యం స్వస్థానాత్స్ఫురతి పునరప్యంగుళీం సంస్పృశేద్వా ।
భావైరేవం బహువిధతరైః సన్నిపాతాదసాధ్యా ॥

తా॥ నాడి మందముగను మిక్కిలి శిథిలముగను అతిచంచలముగను నిలిచి నిలిచియును దృశ్యాదృశ్యముగను నుండినయెడల నది సన్నిపాతరోగమనియు అసాధ్యమనియును ఎఱుంగవలయును.

గ్రంథాంతరే

శ్లో॥ యాత్యుచ్చైః స్థిరాత్యన్తా యాచేయం మాంసవాహినీ ।
యాచ సూక్ష్మాచ వక్రాచ తామసాధ్యాం విదుర్బుధాః ॥

తా॥ నాడి అతివేగంబుగ నెగురుచును మిగుల స్థిరంబుగను మాంససంచారిగను అతిసూక్ష్మంబుగను అతివంకరగను నుండెనేని అది యసాధ్యంబని యెఱుంగవలయును.

మతాంతరే

శ్లో॥ స్పందతే చైకమానేన త్రింశద్వారం యదా ధరా ।
స్వస్థానేన తదా నూనం రోగీ జీవతి నాన్యథా ।
స్థిత్వాస్థిత్వా వహతి యా సా జ్ఞేయా ప్రాణఘాతినీ ॥

తా॥ ఏరోగియొక్క నాడి ఏకగతిగ ముప్పది త్రుటికాలములు నడిచిన ఆరోగి జీవించును తీగ నాడి నిలిచి నిలిచి ఆదేరీతిగ నడిచిన యెడల అట్టిరోగి మరణించును.

గ్రంథాంతరే

శ్లో॥ మహాదాహేపి శీతత్వం శీతత్వే తాపితా శిరా ।
నానావిధా గతిర్యస్య తస్య మృత్యుర్న సంశయః ॥

తా॥ ఏమనుజునికి అత్యుష్ణంబుగ నుండుకాలంబున అతిశీతంబుగను అతిశీతలంబుగ నుండుకాలంబున అతితాపంబుగను నానావిధగతులు గలదిగ నాడి సంచరించునేని అట్టివాఁడు మృత్యువగును.

మతాంతరే

శ్లో॥ పూర్వం పిత్తగతిం ప్రభంజనగతిం శ్లేష్మాణమాబిభ్రతీం ।
స్వస్థానాద్భ్రమణం ముహుర్విదధతీం చక్రాధిరూఢేవ యా ।
తీవ్రత్వం దధతీ కదాచిదపి వా సూక్ష్మత్వమాతన్వతీ ।
నో సాధ్యాం ధమనీం వదంతి మునయో నాడీగతిజ్ఞానినః ॥

తా॥ ఏరోగియొక్క నాడి మందగతిని పొంది నడుచుచుమధ్యమాంగుళియందు వాతశ్లేష్మములయొక్క గతులను పొంది మాటిమాటికి అనేకవిధములుగ చక్రముమీఁదఁ గూర్చున్నవాఁడెట్లు తిరుగునో అట్లు స్వస్థానమును విడిచి అంతలోనే తీవ్రతరమును పొందియొకప్పుడు సూక్ష్మత్వమును పొందిన అట్టిరోగి బ్రతుకఁడని నాడీజ్ఞానులగు మునులు వచించిరి.

గ్రంథాన్తరే

శ్లో॥ త్రిదోషే. స్పందతే నాడీ మృత్యుకాలేచ నిశ్చలా ।
జ్ఞేయా సర్వవికారేషు వైద్యైః కుశలకర్మభిః॥

తా॥ త్రిదోషనాడి సర్వదా సంచరించుచు మృత్యుకాల మాసన్నంబైన కాలంబున నిశ్చలంబుగ నుండును. ఇట్టి భేదరబులును సర్వసన్నిపాతంబులయందును నెఱుంగవలయును.

మతాన్తరే

శ్లో॥ తస్య మృత్యుం విజానీయాద్యస్యేదం నాడిలక్షణమ్ ॥

తా॥ ఈపైని జెప్పంబడిన నాడి ఏమనుజునికిఁ గలిగియుఁ డునో ఆ మనుజుండు యమపురంబున కేగును.

గ్రంథాన్తరే

శ్లో॥ కంపతే స్పందతేఽత్యంత పునస్స్పృశతి చాంగుళీ ।
తామసాధ్యాం విజానీయాన్నాడీం దూరేణ వర్జయేత్ ॥

తా॥ నాడియొకప్పుడు మిక్కిలి వణఁకుచును ఒక్కప్పుడు కొద్దిగా కదలుచును అంతలోనే కనుపడకయును, మరల కనుపడుచును ఉండిన యెడల వైద్యుఁడు అట్టిరోగ మసాధ్యమని యెంచి దూరముగ వదలుకొనవలయును.

మతాన్తరే

శ్లో॥ అతిసూక్ష్మాతివేగాచ శీతలాచ భవేద్యది ।
తదా వైద్యో విజానీయాత్స రోగీ త్వాయుషః క్షయా ॥

తా॥ ఏరోగియొక్క నాడి అతిసూక్ష్మముగను అతివేగముగను శీతలముగను నడిచిన అట్టిరోగి క్షీణాయుష్యయు గలవాఁడని యెఱుఁగవలయును.

గ్రంథాంతరే

శ్లో॥ విద్యుద్వద్రోగిణో నాడీ దృశ్యతే నచ దృశ్యతే ।
అకాలవిద్యుత్పాతేన స గచ్ఛేద్యమసాదనమ్ ॥

తా॥ ఏరోగియొక్క నాడి మెఱుపువలె కనుపడి కనుపడక యుండినను అకాలమునందలి మెఱుపువలె నుండునో అట్టిరోగి యముని సదనంబున కేగును.

మతాంతరే

శ్లో॥ తిర్యగుష్ణా చ యా నాడీ సర్పగా వేగవత్తరా ।
కఫపూరితకంఠస్య జీవితం తస్య దుర్లభమ్ ॥

తా॥ ఏరోగియొక్క నాడి వెచ్చనై వంకరగా నడచుచు సర్పగతిగలిగి మిక్కిలి వేగముగ నడచుచు కంఠమునందు కఫము పూరించి యుండినయెడల అట్టిరోగి యమమందిరంబున కేగును.

గ్రంథాంతరే

శ్లో॥ దృశ్యతే చరణే నాడీ కరే నైవాభిదృశ్యతే ।
ముఖం వికాసితం యస్య తం దూరం పరివర్జయేత్ ॥

తా॥ ఏరోగియొక్క నాడి పాదమునందు కనుపడుచును హస్తమునందు కనుపడక ముఖము వికాసముగ నుండినయెడల అట్టిరోగి యమపురంబున కేగునని యెఱింగి వైద్యుండు వానిని విడువవలయును.

మతాంతరే

శ్లో॥ వాతపిత్తకఫాశ్చాపి త్రయో యస్యాం సమాశ్రితాః ।
కృచ్ఛ్రసాధ్యా మసాధ్యాం వా ప్రాహుర్వైద్యవిశారదాః ॥

తా॥ ఏరోగియొక్క నాడిని వాత పిత్త కఫములు ఆశ్రయించి యుండిన అరోగియొక్క రోగ మసాధ్యమనియు లేక కష్టసాధ్యమనియు వైద్యవేత్తలు వచించిరి.

మాసాంతమృత్యు నాడీలక్షణము

శ్లో॥ భూలతా భుజగాకారా నాడీ దేహస్య సంక్రమాత్ ।
విశీర్ణే క్షీణతాం యాతి మాసాంతే మరణం ధ్రువమ్ ॥

తా॥ నాడి సర్పాకారముగ దేహమంతయు వ్యాపించి శిథిలముగ జీర్ణముగను నుండిన నట్టివాడు మాసాంత్యమునందు మృతుడగును.

అర్ధమాసమృత్యు నాడీలక్షణము

శ్లో॥ దేహే శైత్యం ముఖే శ్వాసో నాడీ తీవ్రా విదాహినీ ।
మాసార్ధం జీవితం తస్య నాడీవిజ్ఞాతృభాషితమ్ ॥

తా॥ ఏరోగియొక్క దేహమందు శైత్యము ముఖమునందు విశేషముగ శ్వాసము కలిగి నాడి తీవ్రముగను మిగుల దాహయుక్తముగ నడచెనేని యట్టిరోగి మాసార్ధము జీవించునని నాడీజ్ఞానులు వచించిరి.

సప్తదినమృత్యునాడీ లక్షణము

శ్లో॥ ముఖే నాడీ వహేత్తీవ్రా క్షణాచ్ఛీతలా వహేత్ ।
ఆయాతి పిచ్ఛిలః స్వేదః సప్తరాత్రం న జీవతి ॥

తా॥ వాతనాడి మిక్కిలి తీవ్రగతి గలిగియుండినను ఒకప్పుడు శీతలముగ నుండిన శరీరమునకు బంకగా చెమటపట్టినను అట్టిరోగి యేడు దినంబులలో మృతి నొందును.

గ్రంథాంతరే

శ్లో॥ క్షణాద్గచ్ఛతి వేగేన శాంతతాం లభతే క్షణాత్ ।
సప్తాహాన్మరణం తస్య యద్యంగే శోఫవర్జితః ॥

తా॥ ఏమనుజునియొక్క నాడి స్వస్థానము వదలి క్షణకాలము తీవ్రంబుగను క్షణకాలము శాంతంబుగను నడచుచు శరీరము శోఫవర్జితముగ నుండెనేని అట్టి మనుజుడేడుదినంబులకు మృతిజెందును

ఏకపదినమృత్యునాడీ లక్షణము

శ్లో॥ పాదాఙ్గులిగతా నాడీ మన్దమన్దా యదా భవేత్ ।
పంచభిర్దివసైస్తస్య మృత్యుర్భవతి నాన్యథా ॥

తా॥ ఏమనుజునియొక్క పాదాఙ్గుష్ఠమును జెందియుండు నాడి మన్దమన్దముగ నడుచునో అట్టిమనుజుండైదుదినంబులలో వైవస్వత పురంబున కేగును.

చతుర్థదివసమృత్యునాడీ లక్షణము

శ్లో॥ పాదాంగుళిగతా నాడీ కోష్ణా వేగవతీ భవేత్ ।
చతుర్భిర్దివసైస్తస్య మృత్యురేవ నసంశయః ॥

తా॥ ఏమనుజునియొక్కనాడి పాదాంగుళిగతంబై కించిదుష్ణము గూడి యతివేగంబుగ నడుచుచుండునో అట్టిమనుజు డస్తగాతి త్వమును జెందును.

మతాన్తరే

శ్లో॥ నిరీక్ష్య దక్షిణే పాదే నాడీమేకాం విశేషతః ।
ముఖం నాడీం వహేన్నిత్యం తదా దినచతుష్టయమ్ ॥

తా॥ ఏమనుజునికి కుడిపాదంబుననొకనాడి యతితీవ్రంబుగ నడుచుచుండుటయేగాక ముఖంబుననయితే మొకనాడినడుచుచుండె నిఅట్టిమనుజుండు నాలవ దివసంబున మృతుండగును.

త్రిరాత్రమృత్యునాడీలక్షణము

శ్లో॥ ముఖే నాడీ యదా నాస్తి మధ్యే శైత్యం బహిః క్లమః ।
యదా మన్దా వహేన్నాడీ త్రిరాత్రం నైవ జీవతి ॥

తా॥ వాతనాడి కదలక లోపల చల్లగనుండి పైపై నాడి మిక్కిలి మందముగ నడచిన నట్టిరోగి మూఁడుదినంబులలో మృతిని జెందును.

గ్రంథాంతరే

శ్లో॥ హిమవచ్ఛీతలా నాడీ జ్వరదాహేన తాపినామ్ ।
త్రిదోషస్పర్శినాం భజతాం తదా మృత్యుర్దినత్రయాత్ ॥

తా॥ ఏమనుజునికి అత్యంత ప్రకారంబులు జ్వరము కలిగి యుండి నపుడు నాడి మంచువలె శీతలముగ నుండుటయేగాక త్రిదోష స్పర్శ సంబంధము కలిగియుండునేని అట్టిమనుజుడు మూడుదివసంబులలో మృత్యువు పాలగును.

మతాంతరే

శ్లో॥ పాదాంగుళిగతా నాడీ చంచలా యది గచ్ఛతి ।
త్రిభిశ్చ దివసైస్తస్య మృతురేవ నసంశయః ॥

తా॥ ఏమనుజునికి పాదాంగుష్ఠగతం బగునాడి మిగుల చలనంబు గనుచుండునో అట్టినరుండు మూడుదినంబులలో సూర్యనందనుని పురంబున కేగును.

ద్వితీయదివసమృత్యునాడీలక్షణము

శ్లో॥ శీఘ్రా నాడీ మలోపేతా శీతలా వాథ దృశ్యతే ।
ద్వితీయే దివసే మృత్యుర్నాడీవిజ్ఞానభాషితమ్ ॥

తా॥ ఏరోగియొక్క నాడి మలోపేతముగను శీఘ్రగతిగలి యును శీతలముగను గనుపడినయెడల అట్టిరోగి రెండవదినంబు యమునాగ్రజునిసదనంబున కేగును.

గ్రంథాంతరే

శ్లో॥ స్థిరా నాడీ భవేద్యస్య విద్యుద్ద్యుతిరివేక్షతే ।
దినైకం జీవితం తస్య ద్వితీయే మృత్యురేవచ ॥

తా॥ ఏరోగియొక్క నాడి చాలకాలము స్థిరముగనుండి మెఱుపువలె తళుక్కుమని కనుపడి కనుపడక యుండునో అట్టిమనుజుడొక దినము జీవించి రెండవ దినంబున దండధరుని చెంతజేరును.

అన్యచ్చ

శ్లో॥ శీఘ్రానాడీ మలోపేతా మధ్యాహ్నేఽగ్నిసమో జ్వరః।
దినైకం జీవితం తస్య ద్వితీయేఽహ్ని మ్రియేత సః॥

తా॥ ఏరోగియొక్క త్రిదోషనాడి మలయుక్తమై శీఘ్రముగ నడచుచు మధ్యాహ్నకాలమందు అగ్నితుల్యముగా జ్వరము వచ్చిన యెడల అట్టిరోగి మఱుదినమున మార్తాండనందనుని గృహంబున కేగును.

గ్రంథాంతరే

శ్లో॥ స్థిత్వా నాడీ ముఖే యస్య విద్యుజ్జ్యోతిరివేక్ష్యతే।
దినైకం జీవితం తస్య ద్వితీయే మరణం ధ్రువమ్॥

తా॥ ఏమనుజునియొక్క నాడి ముఖంబున నిలిచి నిలిచి వర్షఋతువునందు మెఱుపుమెఱయుచున్నట్లుగ మిగుల తీవ్రగతిగలిగి యుండెనేని అట్టివాడు ఒకదినంబు జీవించి మఱుదినంబున వైవస్వతాలయంబున కేగును.

ద్వాదశయామమృత్యు నాడీలక్షణము

శ్లో॥ గతిం భ్రమరకస్యేవ వహేద్యది దినేన తు।
స్కంధేచ స్పందతే నిత్యం పునర్గచ్ఛతి చాంగులౌ॥
మధ్యే ద్వాదశయామానాం మృత్యురేవ న సంశయః॥

తా॥ ఏమనుజునియొక్క నాడి తుమ్మెదవలె ఝుమ్మని నడచును భుజములయందు చలించుచును అంగుళములయందు చలింపకయుండునేని అట్టిమనుజుండు పండ్రెండుయామములలోపల [illegible]పురంబున కేగును.

దినాస్తమృత్యునాడీ లక్షణము

శ్లో॥ మరణే డమరుకాకారా భవేద్దినేవ చ॥

తా॥ దినాంతమునందు మరణము గలిగెడు మనుజునికి నాడి డమరుకమువలె నుండును.

పంచయామమృత్యు నాడీలక్షణము

శ్లో॥ మధ్యే రేఖాగతా నాడీ యది తిష్ఠతి నిశ్చలా ।
పంచభిస్తు ప్రహరైస్తస్య మృత్యుర్జ్ఞేయో విచక్షణైః ॥

తా॥ ఏమనుజునియొక్క అంగుష్ఠమూలమందుండు నాడులన్నియు మధ్యమాంగుళియందు రేఖాగతంబుగ నుండుటయే కాక నిశ్చలంబుగ నుండునో అట్టిమనుజుఁడు పంచయామంబులలో మృత్యుం దగును.

సార్ధయామమృత్యునాడీ లక్షణము

శ్లో॥ ద్వ్యంగుళా బాహ్యతో నాడీ మధ్యే రేఖా బహిర్గతా ।
సార్ధప్రహరకాన్మృత్యుర్జ్ఞాయతే నాత్ర సంశయః ॥

తా॥ ఏపురుషునియొక్క నాడి తర్జనీమధ్యమాంగుళములను వదలి అనామికయందు మాత్రము సంచరించుచు దానిక్రింద రేఖాకారంబుగ స్పృశింపుచు చేసినో అట్టివాఁ డొకటిన్నర యామములో మృత్యువు పొందును.

అర్ధయామమృత్యునాడీ లక్షణము

శ్లో॥ చలాచలితవేగా చ నాసికాధారసంయుతా ।
శీతలా దృశ్యతే యా చ యామమధ్యే చ మృత్యుదా ॥

తా॥ ఏరోగియొక్క నాడి ముక్కులయొక్క శ్వాసోచ్ఛ్వాసముల ఆధారములోఁ గూడియుండి వణఁకుచును చంచలముగను శీతలముగ నుండెనేని అట్టిరోగి ఒకయామము లోపల మరణమును జెందును.

గ్రంథాన్తరే

శ్లో॥ అంగుష్ఠమూలతో బాహ్యే ద్వ్యంగులే యది నాడికా ।
ప్రహారార్ధాద్బహిర్మృత్యుం జానీయాద్వై విచక్షణః ॥

తా॥ అంగుష్ఠమూలమునకు దుండునాడు స్థానంబును వదలి రెండంగుళములను క్రిందుగా మధ్యమానాడికలయందు నడుచుచుండె నేని అట్టివాఁ డర్ధయామమునకు లోపల మరణము పొందునని యెఱుగునది.

భూతజ్వరనాడీలక్షణము

శ్లో॥ తథా భూతాభిషంగే హి త్రిదోషవదుపస్థితా ।
సమాంగా వహతే నాడీ తథా నచ ప్రకుప్యతి ॥

తా॥ భూతాభిషంగము గలవానినాడి త్రిదోషనాడివలె వాత పిత్త శ్లేష్మంబులు సంకలితమయి సమానంబుగ నడచుచుండును.

రోగరహితాపమృత్యుర్నాడీలక్షణము

శ్లో॥ అపమృత్యుర్న రోగాచ్చ నాడీ తత్సన్నిపాతవత్ ॥

తా॥ రోగరహితంబైన అపమృత్యువును గాంచబోవువానినాడి సన్నిపాతనాడివలె నుండును.

దుష్టపిత్తనాడీలక్షణమ్

శ్లో॥ ప్రోక్తం వాతకఫం దుష్టం పిత్తం వహతి దారుణమ్ ।
పిత్తస్థానం విజానీయాద్భేషజం తస్య కారయేత్ ॥

తా॥ ఏమనుజునికి వాతశ్లేష్మనాడులు మిగులం అల్పంబుగను పిత్తనాడి అతిదారుణంబుగను నడుచుచుండెనేని అది దుష్టపిత్తమని యెఱింగి వైద్యుడు చికిత్సఁ జేయవలయును.

సదోష నిర్దోషనాడీలక్షణమ్

శ్లో॥ నాడీ యథా కాలగతిస్త్రయాణాం ప్రకోపశాన్త్యాదిభిరేవ
భూయః । వాతాదిదోషేచ సమేత్య కోపా స్థానే ఽల్పగా
పాకనివృత్తే స్యాత్ ॥

తా॥ నాడి సదా వాతపిత్తశ్లేష్మయుక్తంబుగ నుండును, మఱి యు నది వాతాది రోగంబులయందు ప్రకోపంబుగను నీరోగంబు శాంతత్వమును బొంది యథార్థముగను వాతాదిదోషంబున రోగము మయి ప్రకోపంబుగను పాశాది బద్ధంబున స్థూలంబుగను అల్పంబుగ నడుచుచుండును.

జ్వరదాహ సన్నిపాత నాడీలక్షణము

శ్లో॥ ప్లవప్రబలతాం యాతి జ్వరదాహాభిభూతయే ।
సాన్నిపాతికరూపేణ భవన్తి సర్వవేదనాః ॥

తా॥ నాడి సన్నిపాతతుల్యముగ మిగుల తాపయుక్త జ్వరము గలరోగికి మిక్కిలి చురుకు వడియుచు నడుచుచుండుట యేకాక పైన దాహారింపఁబడు చిహ్నములు గల జ్వరము దాహము ఇవి సన్నిపాతంబున జనించెనేని యనేక వేదనలం గలుగంజేయును.

జ్వరప్రకోపనాడీ లక్షణము

శ్లో॥ జ్వర ప్రకోపే ధమనీ సోష్ణా వేగవతీ భవేత్ ॥

తా॥ నాడి జ్వరప్రకోపమునందు ఉష్ణముగను అతివేగముగ నడుచుచుండును.

మలాజీర్ణశ్లేష్మదోష నాడీలక్షణము

శ్లో॥ మలాజీర్ణేన నితరాం స్పన్దనం పరికీర్తితమ్ ।
నాడీ తన్తుసమా మన్దా శీతలా శ్లేష్మదోషజా ॥

తా॥ నాడి మలాధిక్యము అజీర్ణము వీనియందు మన్దముగ చలించుచుండును. మఱియు నాడి శ్లేష్మాధిక్యంబున శీతలముగను తంతుసదృశంబుగను మందముగ నుండును.

వాతపిత్తము శ్లేష్మవాతజ నాడీలక్షణము

శ్లో॥ చంచలా తరళా స్థూలా కఠినా వాతపిత్తజా ।
ఈషచ్చ దృశ్యతే తూష్ణా మన్దా స్యాచ్ఛ్లేష్మవాతజా ॥

తా॥ వాతపిత్తరోగంబున చంచలముగను ప్రకాశముగను ...లముగను కఠినముగను నడుచుచుండును. మఱియు శ్లేష్మవాద గంబున నాడి కించిదుష్ణముగను మందముగను నడుచుచుండును.

అల్పశ్లేష్మము ప్రబలవాతము ఉష్ణవాతము,
వీటినాడీలక్షణము

శ్లో॥ నిరంతరం ఖరం రూక్షం మన్దశ్లేష్మాతివాతలా ।
రూక్షవాతా భవేత్తస్య నాడీ స్యాత్పిండసన్నిభా ॥

తా॥ నాడి అల్పశ్లేష్మరోగమునందును ప్రబల వాతరోగము ...ందును నిరంతరము తీక్ష్ణంబుగను ఉష్ణముగను నడుచుచుండును. మఱియు నాడి ఉష్ణవాతమునందు పిండమువలె నడుచుచుండును.

సహజవాతము తీవ్రవాతము వీనియొక్క లక్షణము

శ్లో॥ సౌమ్యా సూక్ష్మా స్థిరా నాడీ సహజవాతజా ।
స్థూలా చ కఠినా శీఘ్రా స్పందతే తీవ్రమారుతే ॥

తా॥ ఏమనుజునికి సౌమ్యంబుగను సూక్ష్మముగను స్థిరముగను మందముగను స్థూలముగను శీఘ్రముగను నాడి నడిచెనేని అది తీవ్ర వాతంబని యెఱుంగవలయును.

దుష్టరక్తనాడీలక్షణము

శ్లో॥ మధ్యే కరే మహేన్నాడీ యది సన్తర్పితా ధ్రువమ్ ।
తదా నూనం మనుష్యాణాం రుధిరాపూరితా మలాః ॥

తా॥ దుష్టరక్తము శరీరమందు వృద్ధిపొందెనేని యారక్తము పచ్యమానాశయమునందలి మలంబుతోఁ జేరి సంతాపయుక్తమయి మధ్యహస్తంబున చలించుచుండును.

భూతజ్వర ఏకాహికజ్వర విషమజ్వర నాడీలక్షణము

శ్లో॥ భూతజ్వరే సేకఇవాతివేగా ధావన్తి సద్యోహి యథాబ్ధిగామీ
ఏకాహికేన క్వచన ప్రయాతే క్షణాంతగామీ విషమజ్వరేణ

తా॥ భూతజ్వరమునందలినాడి సముద్రగామినులగు నదులచందంబున నతివేగంబుగను మఱియు ఏకాహికజ్వరము విషమజ్వరః వీనియందు నాడి కొంతకాలం బతివేగంబుగను నిలిచి నిలిచియు జరుచుండును

ద్వ్యాహిక త్ర్యాహిక చాతుర్థికజ్వర నాడీలక్షణము

శ్లో॥ ద్వితీయకే చాథ తృతీయతుర్య
యోర్గచ్ఛన్తి తప్తాభ్రమిన క్రమేణ॥

తా॥ నాడి ద్వ్యాహికము త్ర్యాహికము చాతుర్థికము వీనియందు మిగుల ఉష్ణంబులోఁ గూడి తిరుగ్రుదవలెఁ జనుచునుండును.

అజీర్ణనాడీలక్షణము

శ్లో॥ అజీర్ణేతు భవేన్నాడీ కఠినా పరితో జడా।
ప్రసన్నాతు ద్రుతా శుద్ధ త్వరితాచ ప్రవర్తతే॥

తా॥ నాడి అజీర్ణంబున కఠినంబుగను సర్వత్ర జడముగన అశుద్ధముగను వేగముగను నడుచుచుండును.

మన్దాగ్నినాడీలక్షణము

శ్లో॥ మన్దాగ్నౌ క్షీణతాం యాతి నాడీ హంసాకృతిస్తథా॥

తా॥ మందాగ్ని గలవాని నాడి క్షీణంబై హంసవలె నడుచుచుండును,

దీప్తాగ్నినాడీలక్షణము

శ్లో॥ లఘ్వీ వహతి దీప్తాగ్నే స్తథా వేగవతీ స్మృతా ॥

తా॥ దీప్తాగ్నియందు నాడీ లఘువుగను వేగముగను నడుచు చుండును.

అగ్ని మాంద్యము గ్రహణి వీనియొక్క నాడీలక్షణము

శ్లో॥ పాదేచ హంసగమనా కరే మణ్డూకసంప్లవా ।
తస్యాగ్నేర్మందతా దేహే హ్యథవా గ్రహణీగదః ॥

తా॥ అగ్నిమాంద్యము గ్రహణీరోగము వీనియందు నాడి పాదంబున హంసవలెను హస్తంబున కప్పవలెను నడుచుచుండును.

నాడీనిర్ణయము

సంపూర్ణము.

ఎల్. వి. ప్రెస్, మదరాసు-1—1969

కళాభానువిజయము

అను చక్కని శృంగార నవల

ఈ నవలను ప్రతి స్త్రీ పురుషులు బాలురందరును జదివి వి
యమును సులభముగా గ్రహించునట్లు తేట తెనుగు మాటలతో
వ్రాయబడినది.

ఈ కాలమునందనేక నవలలు వెలువడియున్నవి కదా! వా
నన్నింటిని జదువరులు చూచియే యుందురు ఐనను ఈ నవలతో
సమమగు నవల యింతవఱకెందును వెలువడి యుండలేదని నొక్కి
చెప్పవలయును ఏలయనగా ఈ కథానాయకుడగు కళాభాను
శౌర్యధైర్యగాంభీర్యౌదార్య తేజోమహిమాతిశయంబులును కథ
నాయిక యగు భువనమోహిని పాతివ్రత్య పరమానురక్తత్వము
నెంతయు గొనియాడదగినవి (కళాభానునకు వసుంధరుడను నామాం
తరము గలదు) ఖేండాభైరవుని పూజాధురంధరత్వము వాని ప్రతా
పమును పొగడదగినవి బేతాళుని ఖేండాభైరవుడు బంధించుటయు
కళాభానుడు పరనారాయణానుగ్రహము పొంది ఖేండాభైరవుని
వాని యనుచరులను సహా సంహరించి యదివఱకు ఖేండాభైరవుడ
చెఱగొనియున్న భువనమోహినియను స్త్రీని బురుషులను చెఱ
విడిపించి బేతాళుని బంధవిముక్తి జేయుటయు మొదలగు ఘట్టము
లతివర్ణనీయములు ఇందు బేతాళుని మహోపాయము లద్భుతముగ
నుండును వేయేల? మొత్తముమీద యీ నవల నవరసాలంకార
యుక్తమై చదువరుల మనస్సులకు సానందము గలిగించి కడవఱకు దీని
జదివినగాని తృప్తియుండదనిపించును. వెల 4-0(

శ్రీ వీరబ్రహ్మముగారి చరిత్రము (బుఱ్ఱకథ)

శ్రీ కందిమల్లయపల్లె పోతులూరి వీరబ్రహ్మముగారి చరిత్రను
బుఱ్ఱకథ (జంగముకథ) రూపముగ నింతవరకు యెవ్వరు ప్రకటింప
లేదు. సామాన్య విద్యావంతులకు పామరజనంబులకు సులభముగ
అర్థమగునటుల వ్రాయించి ప్రకటించితిమి కథ మొదటినుండి కడవఱకు
క్రమముగ సాగింపబడినది. జంగముకథ (సుద్దులు) చెప్పి జీవించు జం
గములకు యీకథను నేర్చినచో ప్రజలను సంతోషపెట్టవచ్చును. 2-00

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-1

గ్రంథముల ధరలు

విఘ్నేశ్వర పూజావిధానము	1-00
పెద్దబాలశిక్ష	7-00
జయరామ బాలశిక్ష	3-00
తెలుగు ఎక్కాలు 100 వరకు	0-50
ఆంధ్ర ద్రావిడ బాలశిక్ష	2-00
దస్తావేజుల మతలబులు	10-00
పంచభాషలబోధిని	2-00
షడ్భాష శబ్దార్థ చంద్రిక	10-00
వైకుంఠ పాళీలు	0-50
ముగ్గుల పుస్తకము	3-00
కుట్టుపని స్వబోధిని	15-00
గణితబోధిని పెద్దది	2-00
నలచరిత్ర ద్విపద	10-00
ఉత్తర రామాయణము పద్యకావ్యము	40-00
శ్రీరంగనాథ రామాయణము (ద్విపదకావ్యం)	40-00

శ త క ము లు

సుమతి శతకము	1-50
కృష్ణ శతకము	1-50
రామరామ శతకము	1-50
శతకము	1-50
వేమన శతకము	
కుమారి శతకము	1-50
కుమార శతకము	1-50
భారత సావిత్రి	1-50
నరసింహ శతకము	4-00
గజేంద్రమోక్షము	3-00
ప్రథమకాండం అమరము	3-00
రుక్మిణీ కల్యాణము	3-00
దాశరథీ శతకము	3-00
ఆత్మలింగ శతకము	3-00
కాళహస్తీ శతకము	3-00
రామతారక శతకము	3-00
మల్లికార్జున శతకము	3-00
భాస్కర శతకము	3-00

వ చ న గ్ర ం థ ము లు

భట్టి విక్రమాదిత్యుని కథలు (బైండు)	40-00
భట్టి విక్రమాదిత్యుని కథ చిన్నది	10-00
కళాభాను విజయము	30-00
అపూర్వ చింతామణి (బైండు)	40-00
కాశీ రామేశ్వర మజిలీ కథలు	20-00

గంగమ్మజాతర వేషపు కథ	3-00
మర్యాదరామన్న కథలు	3-00
సుంకరి కొండడి వేషపు కథ	3-00
నలుగురు మంత్రుల కథలు	10-00
వినోదకథామంజరి	10-00
విరాటపర్వం జంగం కథ	10-00
పంచపాండవుల వనవాసము	10-00
పంచపాండవుల అజ్ఞాతవాసము	20-00
బొమ్మల బాలనాగమ్మ కథ	10-00
గయోపాఖ్యానం జంగం కథ	10-00
పెద్ద బొబ్బిలిరాజు కథ	10-00
దేశింగురాజు కథ	10-00
కామమ్మ కథ	4-00
కాంభోజరాజు కథ	4-00
లక్ష్మమ్మ కథ	3-00
చిన్నమ్మ కథ	3-00
ఆరు మరాటీలు కథ	0-50
పురూరవ చక్రవర్తి కథ	6-00
శ్రీ భక్తవిజయము	20-00
మైరావణ చరిత్ర (చిన్నది)	0-50
నలమహారాజు కథ	10-00
నల్లతంగాళ్ కథ	4-00
కమ్మవారి పణతి పసలబాలరాజు కథ	4-00
రేచుక్క పగటిచుక్క కథలు	4-00
మదనకామరాజు కథ	20-00
చిత్తూరుజిల్లా అదాలతు కోర్టుతీర్పు	10-00
కబీరుదాసు చరిత్ర (పెద్దది)	40-00
చార్ దర్వీసు అనగా నలుగురు ఫకీరుల చరిత్ర	20-00
హరిశ్చంద్ర వచనం (పెద్దది)	20-00
భద్రాచల రామదాసు చరిత్ర	10-00
సూర్యచంద్రుల కథ	0-50
శతకంఠ రామాయణము వచనం	30-00
సహస్రకంఠ రామాయణము వచనం	30-00
శరీర మర్మశాస్త్రము అనేక పటములతో	30-00
పరమానంద శిష్యులు	6-00
శుకసప్తతి కథలు	20-00
భోజ కాళిదాసు కథలు	10-00
పదుహారురాజుల కథలు	10-00

తారకామృతసారము	
సన్యాసమ్మకథ	10-00
కాలజ్ఞాన తత్వములు	6-00
వచనకాలజ్ఞానము	3-00
భగవన్నామ సంకీర్తనలు	4-00
ఆత్మబోధామృత తత్వములు	4-00
కబీరుదాసు కీర్తనలు	4-00
త్యాగరాయకృతులు	0-50
పెద్దదాసు చరిత్ర	3-00
కుశలవ కుచ్చల చరిత్ర	10-00
కుశలవుల యుద్ధము	10-00
తెనాలి రామకృష్ణుని కథలు పెద్దది	10-00
చిన్నది	3-00
గులేబకావలి కథ	10-00
అభిమన్యునియుద్ధం (పద్మవ్యూహము)	20-00
వ్రతములు	
28 వ్రతములు	20-00
త్రినాధ వ్రతకల్పము	1-50
6 వ్రతములు	6-00
కేదారీశ్వర వ్రతకల్పము	1-50
	4-00

ధర్మాంగద చరిత్ర పాములాట	- - -
గంగా వివాహము	6-00
కుశలాయకము	6-00
నరహావతార చరిత్ర	4-00
శశిరేఖాపరిణయము పదం	4-00
లంకాయాగం	4-00
లక్ష్మణమూర్ఛ పదం	4-00
నాటకములు	
మల్లెగుంట శశిరేఖ పరిణయనాటకము	6-00
వేదశైల చిత్రాంగి నాటకము	10-00
చింతగుంట గయోపాఖ్యాన నాటకం	6-00
లేపాక్షి రామాయణము	20-00
గయోపాఖ్యాన నాటకం	6-00
బెజుదూరు సత్యపూర్ణోదయ నాటకం	6-00
గరుడాచల నాటకము	6-00
సారంగధర నాటకము	4-00
యక్షప్రశ్నలు	4-00
తిరువళ్ళూరు హరిశ్చంద్ర నాటకము	10-00
సుబ్బకవి ప్రహ్లాద నాటకము	10-00
యిగుడూరు కృష్ణవిజయ మను కంసవధ నాటకం	10-00

వేమన నీతిపద్య రత్నావళి	30-00
వేమనపద్య కఠినపదార్థమంజరి	15-00
వేమన యోగ పద్యరత్నములు	10-00
శ్రీ మహాభక్తవిజయం (బైండు)	40-00
మహాభక్త విజయం చిన్నది	20-00
గుహ్యగీతాసారము బైండు	40-00
వేమనజ్ఞానమార్గం 3002 పద్యములు గలది (బైండు)	40-00
శుకబ్రహ్మ కైవల్యం	20-00
వేదాంత రహస్య దర్పణము	20-00
శ్రీకృష్ణ రుక్మిణీ సంవాదము	20-00
శాంత గోవిందనామం	4-00
అడవి గోవిందనామం	4-00
గురుశిష్య సంవాదం	10-00
నీతిశాస్త్రము	4-00
శ్రీరామనామ మహాత్మ్యం	1-50
ఆంజనేయ దండకం	0-30
శ్రీరామ దండకం	0-30
అమ్మవారి దండకం	0-30
[illegible]	0-30

స్త్రీలపాటలు 26 పాటలు గలది	20-00
నూతన పెండ్లిపాటలు	1-00

స హ స్ర నా మ ము లు

విష్ణు సహస్రనామం	5-00
వెంకటేశ్వర సహస్రనామం	5-00
శ్రీరామ సహస్రనామం	5-00
ఆంజనేయ సహస్రనామం	5-00
కృష్ణ సహస్రనామం	5-00
శివ సహస్రనామం	5-00
గణపతి సహస్రనామం	5-00
సుబ్రహ్మణ్య సహస్రనామం	5-00
లక్ష్మి సహస్రనామం	5-00
లలితా సహస్రనామం	6-00

పాతాంజల యోగశాస్త్రము **15-00**

(తాత్పర్యము గలది) ఇది హఠయోగమునందు గల విషయములగు యోగములం బోలినదై సూత్రాంశము లగు విద్యలను విమర్శచే యోగాంగ పరిశీలనవల్ల నిజ [illegible]

జయోగానందము 10-00

ఈ గ్రంథము పరబ్రహ్మమును తెలియు ... అనేక రహస్య విషయములసంతయు ... యబడియున్నది.

కుక్కుట శాస్త్రము 6-0(

అన్ని శాస్త్రములకంటె కుక్కుట శాస్త్రము ముఖ్యమైనది. ... భుత్వము వారు సహితము దాని నాదరించు ... ఈ గ్రంథ ... కోళ్ళను పెంచు విధానము, కుక్కుట ... చికిత్సనము, ఉచ్చ నీచజాతుల దెలిసికొను ... వారు, పందెమున జయముగాంచుటకీ గ్రంథమును పరిశీలించు ... ముల గ్రహించిన చో విజయమును సాధింపగలరు. ... శాస్త్రమును ... సంపద నభివృద్ధి జేయునటుల, నీ కుక్కుట శాస్త్రమున ... సంపదను పెంపొందించి విశేషలాభమును పొందగలరు.

మిలిటరీ పాక శాస్త్రము 10-0(

మానవజీవితమునకు శాకాహారముతోపాటు మాంసాహారమును ... పరమునక తప్పదు, ఈ గ్రంథమువలన మాంసాహారమును ... యొవరికి వారు తయారుచేసికొన వీలుకలును మాంసాహారమును ... తిలో రుచికరముగ చేసికొనగోరు ప్రతి స్త్రీ పురుషుడు ఈ గ్రంథమ చదివి తీరదగినది.

పుత్రసంతాన సంజీవిమాత్ర సీసా 1-కి 15-(

ఈ సంజీవిమాత్రను ఉదయము 2 దమ్మిడీలు తూనిక చొప్పున రోజులు సేవించినచో వాయువు, పిత్తములను ఖండించి సంతానము క జేయు గొప్ప ఔషధరాజము పుత్రసంతానము కలుగకుండ యుండ ఆటంకము చేయు దోషములను ఖండించి, ఈఅమూల్యమయినసంజీవి మా భుజించిన మరునెలలోనే పుత్రసంతానము కలుగజేయు గొప్ప ఔషధరా ఈ పుత్రసంతాన సంజీవిమాత్రను కొని ఒక పర్యాయము మీయి స్త్రీలకు ఇచ్చి చూడుడు. పుత్రసంతానమాత్ర పరమశ్రేష్టమైనది. ... పుత్రులులేనివారికి పుత్రసంతానమును కలుగజేసి ... ఇది సేవించు ఔషధములతో పత్రిక పంపబడును.

తేలు కాటుకు మందు సీసా 6-కి 18

ఇదినూతనముగా కనిపెట్టబడినఅద్భుతపరిమళౌషధము. దీనిని ...

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1806 మదరాసు-7

5-నిమిషములలో పలుపోటు ప్రకారాగ్గను చల్లార్చి చల్లదనము కలిగించును.
కట్టినతరువాత అర్భటించు వచ్చిన వాగు మందు వేసిన వెనుక ఆనందముతో వెళ్ళు

రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం ... బుడ్డీ 1-కి **20-0**

(ఇది నరములకు, ఎముకలకు ... శ్రేష్ఠమైన సంజీవికల్పం)

మిత్రులారా! ప్రసిద్ధిచెం... మూలికలు, మొదలగు విలువ గల్గిన వస్తువులను చేర్చి మిక్కిలి రుచికరముగా తయారించబడిన గొప్ప ఔ... ము స్త్రీ పురుషులిరువురును వుపయోగించవచ్చును. పథ్యము లేదు. రక్త అమృతసంజీవి కల్పం లేహ్యమును సేవించినచో బలహీనం తలత్రిప్పుట ... గథమును పుచ్చుకొని ... బలమునుకలిగించి దేహదారుఢ్యమును కలుగ చేయునంటి గొప్ప యౌషధరాజము. జీర్ణశక్తి లేనివారికి. యీ యౌషధమును పూర్తిగా ... కలిగించి త్వరలో జీర్ణముకలిగించి రక్తమును వృద్ధిపరచి నిద్ర లేనివారికి నిద్ర కలుగచేయును, బలమునిచ్చు గొప్ప యౌషధరాజము. రక్తశుద్ధి అమృత సంజీవి కల్పం సేవించుటవలన నడుమునొప్పి, కాళ్ళు చేతులు లాగుట ... పిత్తము, వాతము, పిత్తము పీటిని ఖండించి దేహారోగ్యము కలుగుజేయును.

అమృతసంజీవిగుళికలు 100 గుళికలు సీసా.కి **50-0**

ఈ గుళికలు పలువిధములైన సజీవాధారసత్తువ కలుగు వస్తువులతోను పుష్టి... తో తయారుచేయబడినది. స్త్రీపురుషులు యిరువురును వాడవచ్చును. అప... స్వప్నస్ఖలితము స్తోమరితనం బలహీనత రుచి లేకుండుట జీర్ణము నిద్ర లేకుండుట నాడీనరములు బలహీనమగుట ఆకలి లేకుండుట నడుము ... దేహమునకున్ను నరములకు ఎముకల బలమునిచ్చి వీర్యవృద్ధి రక్తమును శుద్ధిపరచి నరములకు ఎముకలకు రక్తం ప్రసరింప ... నిచ్చును. స్త్రీ పురుషులిరువర్లు సేవించిన పుత్రసంతానము బడయుదుర

సంగీత స్వర చింతామణి 2-సీసాలు **10-00**

ఈ మందు పాడునట్టి శక్తిని అధికపరచును. కోకిలము వలె స్వరమ... నట్టి పరమ యౌషధంబు గొంతులో వ్రణాం, గరగరపు దీనిని మాన్పు... సు. సంగీత విద్వాంసులు ప్రసంగము జేయువారలకు యిది ముఖ్యమై ... వలెను.

త రో గ ని వా ర ణి బుడ్డీ 1-కి **12-00**

తీరువ్యాధులు— ముడుగువాతం, చలువాతం, పక్షవాతం, మోచేతులు ... యువు, మేహవాతం. మోకాలువాపు, తిమురువాయువు, సూతికవాయువు వాపు, తొడనొప్పి, దేహము స్థూలమగుట, అపానవాయువులు బైటపడ... చుట, కడుపుబ్బుట, మలమూత్రములను సరిచేసి ఆరోగ్యమునిచ్చును.

సి. వి. కృష్ణా బుక్ డిపో, తపాలుపెట్టె నెం. 1805 మదరాసు-79

శ్రీ ... విషయములు గారి జీవిత చరిత్ర

...గమున ప్రత్యక్షావతార
...వీరబ్రహ్మేంద్ర స్వామివారి
...రిత్ర మిందు చక్కగ వివ
...ఇప్పటివరకు వెలువడిన
...రంటె విపులముగను, సర్వ
...ముగ దెలియవలెనని కడు
...గో వ్రాయించితిమి. వీర
...కారములోని రహస్యములన్ని
...డీకరింపబడినవి. ఇది సకల
...కముగ నుండవలెనను, తలం
...ఖ్యభాగములలో కాలజ్ఞాన
...యించినాము. వేయేల ఈ

...థమును బాలురను, బాలికలును, స్త్రీ పురుషులలో యువకుల
...దలు శతవృద్ధుల వఱకు బదువవలసిన విషయములు గలవు. అతి
...భ శైలిలో దళసరి కాగితములపై చక్కగ ముద్రించి బైండు
...మంచి అట్టపై మూడు రంగులలో ముద్రింపబడిన చిత్రము గల
...కిట్ కవరు వేయించి సామాన్యులకు గూడ అందుబాటులో నుండ
... తక్కువ వెలనే నిర్ణయించితిమి. వెల 5-00

వేమన నీతిపద్య రత్నావళి

1116 పద్యములు, 18 శీర్షికలు, భావసహితము

...థ సంధాతలు: శ్రీ నేదునూరి వీరవెంకటాద్రి, వెంకటరామానుజం

ఈ రత్నావళి శ్రీ నేదునూరి వారిచే అనేక నూతన విషయ...
లు మెనరూ కనుగొనలేని అపూర్వమైన సమస్యలుగల పుస్తకము
...టుఅయి సిద్ధముగా నున్నది.

ఈమధ్యలో వెలువడిన పెద్దవేమన గ్రంథములకు వహా వేమన
...గారి గ్రంథములకు చాల సహస్రాంశముల తేడాతో యున్న అపూర్వ
...తన గ్రంథరాజము. 5-00